# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 15 అక్టోబరు, 2025 | పేజీలు : 08


## కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడి చేరిక



2 లో

## ఆర్గానిక్ వ్యవసాయంతో అందరికి

# ఆరోగ్యం




2 లో




### సామాజిక సేవే

# లయన్స్ క్లబ్ లక్ష్యం

**పజాపక్షం/ తొర్రూరు :** సామాజిక సేవే లక్ష్యంగా తొర్రూరు లయన్స్ క్లబ్ పని చేస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామనర్సయ్య అన్నారు. మంగళ వారం తొర్రూరు లయన్స్ క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను డాక్టర్ రామనర్సయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. మండలంలోని ఖానాపురం పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, పలకలు, బలపాలు, వాటర్ బాటిల్, తొర్రూరు పట్టణ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్‌లో బియ్యం, నిత్యావసర సరుకులు, కుమ్మరికుంట్ల పాఠశాలలో బ్యాగ్స్, ఆల్ ఇన్‌వన్ పుస్తకాలు, హామాలీ కూలీలకు టీ షర్టులు పంపిణీ, అంబేద్కర్ క్రాస్ రోడ్డులో అన్నప్రసాద వితరణ, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నప్రసాద, మందులను పంపిణీ చేసి వైద్యులను సన్మానించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ రామనర్సయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రతినిధుల జన్మదినం సందర్భంగా నిరుపేదలకు అండగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ జీఎంటీ కోఆర్డినేటర్ లయన్ వెంకట్‌రెడ్డి, లయన్ ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, ఆర్‌సి దామెర సరేశ్, జెడ్‌సీ చిదిరాల నవీన్, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, వేముల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు బోల్తా ...
## త్రుటిలో తప్పిన ప్రమాదం

**ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం తిరుమలగండి గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద కార్ బోల్తా పడింది ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు ఇల్లెందు నుండి వరంగల్ వైపు వస్తుండగా మూలమలుపు వద్ద నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగింది. మూలమలుపు ప్రమాదాలకు ప్రధానకారణంగాస్థానికలుఆందోళనవ్యక్తంచేస్తున్నారు.



# నాపై ఆరోపణలు అవాస్తవం.!

**నిబంధనల ప్రకారం నియామకం అయ్యాను..**
**పారదర్శకంగా సేవలందిస్తున్నాను**
**ఇన్‌చార్జి డిసిపిఒ వెంకటస్వామి**



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఇటీవల కొన్ని పీడీఎఫ్ పత్రికలలో తనపై ప్రచురితమైన తప్పుడు వార్తా కథనాలను ఖండిస్తున్నట్లు డీసీపీఓ ఇంచార్జి ఆముదాల వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ, 2018లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం, మహిళా శిశు సంక్షేమ శాఖ హైద్రాబాద్ వారు నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలో మెరిట్ సాధించి, ఎంపిక కమిటీ నిర్వహించిన మౌఖిక పరీక్షలో మొదటి స్థానం పొంది, 2018 ఆగస్టు రెండున జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాలల సంరక్షణ అధికారి (ఎన్‌ఐసీ) గా విధుల్లో చేరానని, అప్పటి నుండి బాలల రక్షణ, సంరక్షణ కొరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవలి కాలంలో, కొంతమంది తొలగించబడిన వ్యక్తులు, ఉద్యోగం పొందని వ్యక్తులు కలిసి ఒక ముఠా గా ఏర్పడి వ్యక్తిగత కక్షతో కొన్ని గుర్తింపు లేని పత్రికలలో తప్పుడు వార్తా కథనాలు ప్రచురిస్తున్నారని అన్నారు. కుమారి పులిగంటి సుప్రియ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, చైల్డ్ హెల్ప్ లైన్ నియామక ప్రక్రియ జిల్లా సంక్షేమాధికారి పర్యవేక్షణలో జరిగిందని, డీసీపీఓ ఇంచార్జి కేవలం ఇంటర్వ్యూ బోర్డు సభ్యునిగా మాత్రమే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాల్గొన్నానని ఉద్యోగ నియామకాలపై తనకు ఎటువంటి అధికారమూ లేదని అన్నారు. అలాగే సహోద్యోగులను బెదిరించానని చెప్పడం పూర్తిగా అసత్యమని, తాను దళిత సహోద్యోగుల పట్ల ఎప్పుడూ వివక్ష చూపలేదని, ఎవరి జీతాలు నిలిపివేయలేదని ఆ అధికారమే తనకు లేదని కావాలని తనపై

తరువాయి 2లో

# జిల్లా అధ్యక్ష పదవి రేసులో కోటగిరి సతీష్ గౌడ్

## కష్టకాలంలో పార్టీకి ఇష్టంగా పనిచేసిన తనకు అవకాశం ఇవ్వాలని కోరిన సతీష్ గౌడ్



**ప్రజాపక్షం/టేకుమట్ల:** భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేసులో టేసులో మండలం ఏంపేడు గ్రామానికి చెందిన యువజన నాయకుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఉన్నారు. గత 15 సంవత్సరాలుగా కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, యువజన కాంగ్రెస్ నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి ఎంతోమంది యువజన కాంగ్రెస్ సైనికులను తయారు చేసి పార్టీకి కొత్త తరాన్ని అందించడానికి నా పాత్ర పోషించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో తనతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు గురి చేసిందని, ఎన్నో అవమానాలకు గురిచేసి,ఎన్నో అక్రమ కేసులు బనాయించి, ఆర్థికంగా మానసికంగా హింసించిన భరించి బాధ్యతతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ. కుటుంబానికి దూరమై నిద్ర లేని రాత్రులు గడిపి గ్రామాల్లో పార్టీ బలోపేతానికి తాను పడ్డ కష్టం ప్రజలు గమనించారన్నారు. నాడు అధికార పార్టీ ఎన్నో ప్రలోభాలు పెట్టిన.అక్రమ కేసులు పెట్టిన కార్యకర్తలు అధైర్య పడకుండా ఎప్పటికప్పుడు వారికి ధైర్యం చెబుతూ, పార్టీని కాపాడుకోవడం అధిష్టానానికి తెలిసిన విషయమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సహకారంతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, డిసిసి అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో పీసీసీ ఏ కార్యక్రమం ఇచ్చినా మొక్కవోని దీక్షతో ముందుకు నడిపించి పార్టీ కార్యక్రమంలో గానీ,సోషల్ ఆక్టివిటీస్ లో గాని ఈరోజు జిల్లాలోనే మండలాన్ని ఆర్గనైజేషన్ పరంగా ముందుకు తీసుకువెళ్లి నాయకునిగా,ఎంతో మంది జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులను మండలం నుండి అందించిన నాయకుడిగా,పార్టీ లయాల్టీ ఉన్నా ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నేను జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నానని, తప్పకుండా ఆ పదవికి న్యాయం చేసే శక్తి నాకు ఉందని కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు. పార్టీ అంటే ప్రాణంగా భావించి, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోటి సాధ్యం రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో సాధ్యమవుతుందని ప్రగాఢంగా నమ్మిన వ్యక్తిగా, 2018 ఎన్నికల్లో చెమటోడ్చి గెలిపించిన గండ్ర వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మోసం చేసి పార్టీ మారితే,తను రాజీనామా చేయాలని ఎన్నో నిరసన కార్యక్రమాలు చేసిన వ్యక్తిగా,అతను ఎన్ని నిర్బంధాలు చేయాలని చూసినా ఎన్ని అక్రమ కేసులు నా మీద బనాయించాలని చూసిన పార్టీయే ప్రాణంగా బ్రతికిన వ్యక్తిగా,ఈ రోజు వరకు అక్రమ కేసులపై కోర్టుల చుట్టూ తిరుగుతున్న వ్యక్తిగా,గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా చేసిన కార్యక్రమాలు చూసి తనకు అవకాశం కల్పించాలని సతీష్ గౌడ్ పార్టీ అధిష్టానాన్ని విజ్ఞప్తి చేస్తున్నాడు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి,కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో ఇష్టంగా పని చేస్తూ,మండలాన్ని జిల్లాలో, ఉమ్మడి జిల్లాలో పార్టీ కార్యక్రమాల పరంగా చురుగ్గా పాల్గొంటు ఒక ప్రత్యేకత ను చాటిన సతీష్ గౌడ్ కి అధ్యక్ష పదవి రావాలని కాంగ్రెస్ పార్టీ అభిమానులు యువకులు కోరుకుంటున్నారు.

## రైతులకు వ్యవసాయ అధికారులు పలు సూచనలు

### మండల ఇన్‌చార్జి ఎఒ వేణుగోపాల్



**ప్రజాపక్షం/మంగపేట:** మండలం లోని పలు వరి పొలాలను ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి అర్ వేణుగోపాల్ ఏఈఓ మహేష్ తో కలిసి సందర్శించారు ప్రస్తుత వాతావరణ పరిస్తుతుల వలన వరి పంటలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆకు చుట్టు పురుగు ఉధృతి అధికంగా ఉండటడం గమనించడం జరిగింది అని తెలిపారు. ఆకు ఎండు తెగులు నివారణకు పూత దశలో ఉన్న పొలాలకు ప్లాంటోమైసిన్ లేదా పోశామైసిన్ ఒక ఎకరానికి పూత దశలో లేని పొలాలకు ప్లాంటోమైసిన్ కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఒక లీటర్ నీటికి కలిపి వాడాలి అలాగే ఆకు చుట్ట పురుగు నివారణకు తగు మందులు వాడి రైతులు అధిక దిగుబడి పొందాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు నూనె లింగయ్య, బొమ్మరబోయిన రమేష్, పెంట్యాలసాంబయ్య,ఉదగుల శ్రీను పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత



**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని ఆరవ వార్డుకు చెందిన మంగళపల్లి బాలాజీ తండ్రి మంగళపల్లి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, మున్సిపాలిటీ నాల్గొవ వార్డు మాజీ కౌన్సిలర్ పేర్ల యమున జంపన్న ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి 75కిలోల బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయిశెట్టి వెంకన్న, జైసింగ్ నాయక్, రాయిశెట్టి ఉపేందర్, మాజీ ఎంపీటీసీ ఆశయ్య, స్వామి, రిటైర్డ్ సీఐ రామస్వామి, అర్వపల్లి, ఎల్లయ్య, చంద్రయ్య,సుధాకర్,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చేయూత: విజయ్‌గౌడ్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన నీలం రామచంద్రు, భాషబోయిన అంజయ్యల కుటుంబాలను రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టి యువజన నాయకులు పుట్టపురి విజయ్ గౌడ్ మంగళవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు తాటికాయల రాజేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు సారంగం, నాయకులు అనిల్, సత్యనారాయణ, లత, యాదగిరి, స్రవంతి మొగలి, సోమశేఖర్, రాజు, సారంగం, నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్గానిక్ వ్యవసాయంతో అందరికి ఆరోగ్యం

### సిద్దిపేట కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ఆహారం అందరికి అవసరం..వ్యవసాయ యూనివర్సిటీ వారి పరిశోధనలను ప్రజలకు ఉపయోగించేందుకు కృషిచేస్తున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ హైమావతి అభినందించారు. విశాల దృక్పథంతో అనేక ప్రయోజనాల కోసం రైతులు పండిస్తున్నారన్నారు. దేశంలో 150 కోట్ల జనాభా ఉన్న ఆహారాన్ని అందించగలుగుతున్నామని.. కరోనా సమయంలో కూడ ఆహారం గురించి ఎక్కడ ఇబ్బంది కలుగకుండ సగర్వంగా నిలబడగలిగింది అది రైతు ఒక్కటేనన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,వ్యవసాయ పరిశోధన కేంద్రం వద్ద రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హైమావతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను 20 ఏండ్లు వచ్చేవరకు వ్యవసాయ చేశానని, అన్ని పంటలు పండించే ప్రక్రియ గురించి పూర్తిగా అవగాహన ఉందన్నారు. గతంలో సాంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం ఉండేదన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త వంగడాలను, కొత్త పద్ధతులను వరి,పత్తి, ఇతరత్రా పంటలలను అయా పద్ధతులను అలవర్చుకొని రసాయనాలను వాడకుండ విద్యార్థులకు తెలియజేసే రకరకాలైన పద్ధతులను రైతులు అలవర్చుకోవాలన్నారు.యూరియాను బాగా వినియోగించటం వల్ల ఆనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఆనారోగ్యానికి కారణం రసాయన ఎరువులు వాడటం మూలంగా నేల, నీరు కలుషితం అవుతుందన్నారు. ఈ కలుషితం అయిన నేల నుండి ఆహారాన్ని నీటిని తాగుతున్నాం, గాలిని పీలుస్తున్నట్లు తెలిపారు. గతంలో లేని రోగాలు, ఆరోగ్య సమస్యలు ఇప్పుడు వస్తున్నాయన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం సాగుచేసి అందరం ఆరోగ్యంగా ఉందామన్నారు. ఇది ఒక్కరోజుతో అయ్యే పనికాదని, మెల్లమెల్లగా మంచి ఆహారాన్ని అందించి అందరికి జీవనాన్ని అందించటం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. అంతకు ముందు వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను కలెక్టర్ తిలకించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన అధిపతి సంతోష్, ఏడిఏ పద్మ. సునితదేవి, వంగ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఆటో బోల్తా

### ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరొకరికి స్వల్ప గాయాలైన సంఘటన శనివారం మధ్యాహ్నం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర తండాకు చెందిన మాలోతు మహేందర్ తన ఆటోలో కూలీలను ఎక్కించుకుని రఘునాథపల్లి మండల కేంద్రానికి వచ్చి కూలీలను వదిలిపెట్టి, ఆటో తిరిగి వెళ్తున్న క్రమంలో ఖిలాషాపూర్ రోడ్‌లో గల కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ మహేందర్ తలకు, భుజానికి తీవ్ర గాయాలు కాగా, ఆటోలో ప్రయాణిస్తున్న సుశాంత్ అనే మరొక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 కి సమాచారం అందించగా మహేందర్‌కు వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఇందులో 108 వైద్య సిబ్బంది భాస్కర్, పైలట్ సంపత్‌లున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడి చేరిక

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నగునూరి రమేష్ గౌడ్ మంగళవారం మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంథని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఆయనకు మంత్రి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మంత్రి సూచించారు.

## నాపై ఆరోపణలు అవాస్తవం.!

(మొదటి పేజీ తరువాయి)

బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ చైర్మన్ కు సంబంధించిన కేసు విషయమై కూడా తన పేరు అనవసరంగా లాగి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, జిల్లా ఎస్పీ ఆదేశాలతో జరిగిన విచారణలో పులిగంటి సుప్రియ తన తోటి ఉద్యోగుతో లేఖ రాయించి తానే స్వయంగా సంతకం చేసిందని తేలడంతో కేసు మూసారని అన్నారు. డీసీపీయూ సిబ్బందితో పాటు చైల్డ్ హెల్ప్ లైన్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖి సిబ్బంది నకిలీ ధృవపత్రాల ఆరోపణలపై విచారణ కొనసాగుతోందని, విచారణ పూర్తికాకముందే తమ మీద నకిలీ పత్రాలు సమర్పించారు" అని పత్రికల్లో ప్రచురించడం చాలా బాధాకరమని అన్నారు. తాను విధులను నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వహిస్తున్నానని కొంతమంది వ్యక్తులు తన ప్రతిష్టను దెబ్బ తీయడానికి ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారుని తప్పుడు ఆరోపణలపై సత్యం తెలుసుకోకుండా పత్రికలలో ప్రచురించడం అనైతికమని, పత్రికారంగ గౌరవాన్ని కాపాడుతూ సమాజహిత దృక్కోణంతో వార్తలను ప్రచురించాలని ఈ సందర్భంగా ఇంచార్జి డీసీపీఓ ఆముదాల వెంకటస్వామి కోరారు.

## యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న

### ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి దేవుని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎన్.ఎస్.ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులు అవగాహన పొందాలి



**ప్రజాపక్షం/జనగామ:** విద్యారంగాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని అందుకు అనుగుణంగా డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులు అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.పట్టణంలోని ఏకశీల బీఈడీ కళాశాలలో విద్యాశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యాభోదన కూడా మారాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ప్రతి విద్యార్ధికి ఆలోచన పెరిగేందుకు దిక్చూచి ప్రోగ్రాం ఉపయోగపడుతుందన్నారు. పర్సనల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటివి ప్రతి విద్యార్ధికి అవసరమని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు నిరంతర సాధన చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏఎమ్ఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## భీష్మారెడ్డి కుటుంబ సభ్యులకు ఆరూరి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి :** పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం సన్నూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుందూరు భీష్మారెడ్డి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబాన్ని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించారు. తొలుత భీష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ టి.రాజేశ్వర్ రావు,వన్నాల శ్రీరాములు,ఏకశిలా హాస్పిటల్ చైర్మన్ కుందూరు కరుణాకర్ రెడ్డి, నాయకులు వన్నాల వెంకటరమణ, గాడిపెల్లి రాజేశ్వర్ రావు, ఏకాంతం తదితరులు పాల్గొన్నారు.అలాగే భీష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుమారులు విక్రంరెడ్డిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,కేయూ దూరవిద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శాగంటి శ్రీనివాస్,ప్రముఖ బిల్డర్ జంగా విపిన్ పాల్ రెడ్డి పరామర్శించారు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు :** కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా పార్టీ కార్యకర్తలు నిర్వమించారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకలు వివిధ గ్రామ కమిటి కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.మండల పార్టీ అధ్యక్షలు వజ్జ సారయ్యకు పట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి మాజీ ఎంపిపి జిల్లా కార్యదర్శి భానోత్ విజయ రూప్సింగ్ ఇర్ప రాజేశ్వర్ నాయకలు పాల్గోన్నారు.

## తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనువాస్



**ప్రజాపక్షం/గూడూరు:** గత ఆదివారం అర్ధరాత్రి నుండి తెల్లవారుజూము వరకు కురిసిన భారీ వర్షానికి మహబూబాబాద్ జిల్లా గూడూరు కొత్తగూడ గంగారం మండలాల్లో తడిసిన మొక్కజోన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనువాస్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.మంగళవారం గూడూరు మండల కేంద్రంలోని సిపిఎం కార్యలయంలో కొత్తగూడ గంగరం గూడూరు ఏరియా కమిటి సమావేశం జనగాం వీరస్వామి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సాదు శ్రీనువాస్ మాట్లాడుతూ గూడూరు కొత్తగూడ గంగారం ఏరియాలో ఎక్కువగా రైతులు మొక్కజోన్న పంటను సాగు చేస్తున్నారని ఆరుకాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయంలో అతివృష్టి వల్ల మొక్కజోన్న పంటలు కల్లాలు లో తడిసి ముద్దయ్యాయని పెట్టిన పెట్టుబడి రాక ప్రవేటు వ్యాపారుల దగ్గర తీసుకున్న అధిక వడ్డిలు కట్టిలేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఇలా అన్ని పంటలు చేతికి వచ్చే క్రమంలో వర్షంతో పూర్తిగా తడిసి పోవడం వల్ల ఎలా కట్టాలో తెలియక తీవ్ర ఆందోళనకు రైతులు గురవుతున్నారని అన్నారు.ప్రత్యేకంగా మొక్కజోన్నలు కొనుగోలు చేసేందుకు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి రైతులను అదుకొవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకలు నక్క సైదులు కొమరం భాగ్యలక్ష్మి అడ్డూరి లక్ష్మణాచారి దుర్గమ్మ లక్ష్మీయ్య చంద్రయ్య మురళి సుమలత ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ అందజేత



**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** మండలంలోని తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షకు హాజరవుతున్న 8వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మాదిరి ప్రశ్నాపత్రాలను యూత్ ఫర్ సేవా సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మేనేజర్ మెంగా అరవింద్ అందచేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థుల కోసం జాతీయ స్థాయి ఉపకార వేతనం ప్రతీ ఏడాది అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎక్కువ మంది విద్యార్థులకు సంస్థ తరపున స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు అరవింద్ తెలిపారు. విద్యార్థులందరూ ఈ స్టడీ మెటీరియల్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించి మంచి మార్కులతో స్కాలర్ షిప్ పొందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు లింగమూర్తి, శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, కృపమ్మ, సలావుద్దీన్, పీడీ గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి, సోమేశ్వరి, జగదీశ్, రవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లీ బిడ్డకు ప్రాణం పోసిన ఆశ వర్కర్లు

అభినందనలు తెలిపిన నెల్లుట్ల యువత



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** గత రెండు రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన, ఏదునూరి కనుక లక్ష్మి, పురిటి నొప్పులతో, బాధపడుతూ మండల కేంద్రంలో నుండి ఆటోలో తీసుకు వెళ్తున్న తరంలో, ఆశ వర్కర్లు గమనించి నెల్లుట్ల గ్రామంలో, ఆశా వర్కర్లు కనుక లక్ష్మికి ఆటోలో, ప్రసవించగా తల్లి బిడ్డను ప్రాణం పోసిసురక్షితంగా కాపాడారు. ఇందులో భాగంగా, నెల్లుట్ల యువత ఆధ్వర్యంలో, ఆశా వర్కర్లు, తుడిగొండ సరస్వతి, నల్ల సుగుణ, నర్సింగ పద్మ, జగ్గం ఉమా, చీట్టూరి అరుణ, కొంద్ర పుష్ప, నర్సింగ రజిత, మనోహర, లకు, వారు శాలువలతో సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం నల్ల రాహుల్ మాట్లాడుతూ, నెల్లుట్ల ఆశ వర్కర్లు, మానవత్వంతో తల్లి బిడ్డల ప్రాణాలు కాపాడిన వారికి, వారు రుణపడి ఉంటారని, ఉద్యోగమే దయ్యం కాకుండా, మానవత్వంతో పనిచేసి, సమాజంలో ఆశా వర్కర్లు మంచి గుర్తింపు సాధించుకున్నారని వారు అన్నారు. రాబోయే రోజులలో, ఉద్యోగులు, ప్రభుత్వ ఇచ్చే జీతం కోసమే కాకుండా, మానవత్వాన్ని చాటే అందుకు పని చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల విల్సన్, చిట్టూరి అమృత్, నల్ల కమలాకర్, దామర పుల్ల లక్ష్మణ్, నల్ల దిలీప్, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులు కలెక్టర్ పరిశీలన

**ప్రజాపక్షం/జనగామ:** మండలంలోని పెంబర్తి గ్రామం వద్ద రూ.5 కోట్లతో నిర్మిస్తున్న ఇందిర మహిళ శక్తి భవన నిర్మాణ పనులను పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని జాప్యం తగదన్నారు. పనులు నాణ్యతపరంగా చేపట్టే విధంగా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట అధికారులు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, రంజిత్, తదితరులున్నారు.

## నేటి నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి ఆసోడా



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయనున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, డాక్టర్ కుమారస్వామి ఆసోడా తెలిపారు. మంగళ జిల్లా కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి టీకాల కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 మండలాల్లో 69,427 ఆవు జాతి పశువులకు 62,758 గేద జాతి పశువులు ఉన్నాయని, మొత్తం 1,32,185 పశువులకు ఈనెల 15 నుంచి నవంబర్ 14 వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయనున్నట్లు అయన తెలిపారు. జి ల్లా లో పనిచేస్తున్న పశు వైద్య వైద్య అధికారులు, పశు వైద్య సిబ్బంది టీకాలు వేసేందుకు గాను 22 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

బిఆర్ఎస్వి జిల్లా విద్యార్ధి విభాగం నాయకుడు కొల్లోజు దిలీప్ కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్వి జిల్లా విద్యార్థి విభాగం నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్ ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు రాలు గండ్ర జ్యోతి రమణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రతి కళాశాలకు కాంగ్రెస్ బాకీ కార్డును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా విద్యార్థి విభాగం కొల్లోజు దిలీప్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ఇప్పటి వరకు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ వద్దకు వచ్చినప్పుడు మాకు ఇచ్చిన హామీలు ఎక్కడ అని ప్రశ్నించాలని తెలిపారు.విద్యార్థినిలకు స్కూటీ, నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్ మెంట్ ఏమైందని ప్రశ్నించాలన్నారు. డిగ్రీ పూర్తయిన విద్యార్థులు యూనివర్సిటీకి కోర్స్ ఫీజు కట్టలేక విద్యార్థులు వారి సర్టిఫికెట్లను తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, స్కాలర్షిప్ సైట్ ఓపెన్ కాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఏదైతే ఫీజు రీయంబర్స్మెంట్ ఉందో తక్షణమే రిలీజ్ చేయాలని దిలీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వి నాయకులు కొమ్ము దేవేందర్ యాదవ్, బానోతు మహేశ్వర్ నాయక్, ఉల్లి మోహన్, రవి కిరణ్, హరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సిసిఐ కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

## పత్తి కొనుగోళ్లను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం / హుస్నాబాద్ 14:** ప్రభుత్వం సీ సీ ఐ కొనుగోళ్లను వెంటనే ప్రారంబించాలని బిఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బిఆర్ ఎస్ పార్టీ నేతలు పట్టణంలోని పత్తి కొనుగోళ్ల చేస్తున్న బాలాజి కాటన్ మిల్లును సందర్శించి పత్తి కొనుగోళ్లను రైతుకు ఇచ్చె ధరను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర 8100 ఉంటే ప్రయివేటు కొనుగోళుదారులు 4వేల 500ల నుండి 5వేల వరకు మాత్రమే ఇస్తున్నారని, తేమ శాతం , పత్తి నాణ్యతలేదని నలుపు ఉందని నగదు కటింగ్ పేరుతో రైతును నిలువుదొపిడి చేస్తున్నారని అరోపించారు. అరగాలం కష్టపడి వర్షలకు పంట దెబ్బతిని ఉన్న పత్తినైన సరైన ధర ప్రయివేటు దారులు పెట్టకపోవడంతో రైతు పెట్టిన నెట్టుబడి రాక కనీసం కూలీ డబ్బులైన రాని ప్రరిస్థితిలో రైతు ఉంటే ప్రభుత్వం మాత్రం కొనుగోళ్లను ఎందుకు ప్రారంబించటం లేదని ప్రశించారు. రైతు ప్రభు త్వం అని చెప్పుకుంటు నేడు రైతులకు అన్యాయం చేస్తుదని అరోపించారు. రైతులు పత్తి పంట ఎరుకుని అమ్ముకుందాని గత 15 రోజులుగా ఎదిరిచూస్తున్న ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం సీసీఐ కొనుగోళ్లను ప్రారంబించి దళారుల నుండి కాపాడలని డిమాండ్ చేశారు. నాయకులు ముల్కిరెడ్డి మోహన్‌రెడ్డి, మేకల వికాస్‌యాదవ్‌లు పాల్గోన్నారు.

## మధ్యాహ్నం భోజనంపై నిర్లక్ష్యం వహించిన హెచ్‌ఎం సస్పెన్షన్

**ప్రజాపక్షం/సిద్దిపేట :** విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించటంలో విఫలమైన విధుల నిర్లక్ష్యం వహించిన నంగునూర్ మండలం బద్దిపడగ జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ పద్మను జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి విధుల నుండి సస్పెండ్ చేశారు. ఈనెల 13న సోమవారం జిల్లా కలెక్టర్ హైమావతి నంగునూర్ మండలం బద్దిపడగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మీకంగా తనికీ చేశారు. మధ్యాహ్న భోజనంలో మెను ప్రకారం లేకపోవటం, పాఠశాలలో పరిశుభ్రత పాటించకపోవటం జిల్లా కలెక్టర్ గమనించి పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ పద్మను విధుల నుండి సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. దీంతో డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం పద్మను విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం వేడుకలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 5 నుండి 12 వరకు సమాచార హక్కు దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం తాసిల్దార్ మల్లయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి పలువురికి సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. సమాచార హక్కు వేడుకల్లో భాగంగా ఆర్.టి.ఐ లో ముఖ్యమైన సమస్యలు అడిగి పరిష్కారం చూపిస్తున్న కంచరి బ్రహ్మం కు శాలువతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంచడానికి సమాచార హక్కు చట్టం వచ్చిందని , ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండాలని , చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్ పాఠశాలకు స్మార్ట టివి, కంప్యూటర్ వితరణ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల పరిధిలోని తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టివి, కంప్యూటర్, స్కూల్ బ్యాగులు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జగదేవ్‌పూర్ మండల శాఖ అధ్యక్షులు తలారి శ్రీనివాస్ మంగళవారం పేద విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలన్న లక్ష్యంతో మంగళవారం పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండే నాణ్యమైన సాంకేతిక విద్యను అంధించాలన్నా అలోచనతో పాఠశాలకు స్మార్ట్ టివి, కంప్యూటర్‌ను బహుకరించినట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలలు బలోపేతం అయితేనే ప్రభుత్వ విద్యా వ్యవస్థ మనుగడ సాధ్యమవుతుందని



అన్నారు. కాగా పాఠశాలకు టివి, కంప్యూటర్, స్కూల్ బ్యాగులు అందజేసిన శ్రీనివాస్, వేణుగోపాల్, యాదగిరిలకు పాఠశాల అధ్యాపకులు, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## టాటా ఎఐఎ బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** రక్తదానం ప్రాణదానంతో సమానమని టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్ అన్నారు. టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ హెడ్ సీతాకాంత మోహపత్ర,ఎడిఒఎ జగిత్యాల క్లస్టర్ సుర రాము ఆదేశానుసారం పద్మభూషణ్ రతన్‌టాటా ప్రథమ వర్ధంతి వారోత్సవాలను పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలోని టాటా ఎఐఎ బ్రాంచ్‌లో రక్తదాన శిబిరాన్ని మంగళవారం బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్,అసిస్టెంట్ మేనేజర్ నవీన్‌గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్ మాట్లాడుతూ రతన్‌టాటా ప్రథమ వర్ధంతి సందర్భంగా రక్తదానం శిబిరం,ఉచిత కంటి పరీక్షలు,అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషమని,రతన్‌టాటా



ఎందరికో ఆదర్శమని అన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది మృతి చెందుతున్నారని,ప్రతి ఒక్కరూ ఆరు నెలలకొకసారి రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు,స్టాఫ్,అడ్వైజర్స్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టండి

## తహసీల్దార్ కు వినతి పత్రం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం ;** అల్లాదుర్గం గ్రామ శివారులోని 379 ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు ను అరికట్టి ప్రభుత్వ పట్టా భూములను కాపాడాలని తాసిల్దార్ మల్లయ్య కు మంగళవారం పలువురు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అల్లాదుర్గం మండల పరిధిలోని (379, 265, 266, 267) ప్రభుత్వ భూములలో రాత్రి, పగలు అడ్డు అదుపు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు జరిపి అక్రమార్కులు మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఇప్పటివరకు దీనిపై ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఒక్కోసారి సెలవు దినాలలో రాత్రి పగలు మట్టి తవ్వకాలు జరుపుతున్నారని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిపై బెదిరింపులకు, దాడులకు సైతం తెగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తవ్వకాల వల్ల ప్రభుత్వ పట్టా భూములు దేనికి పనికిరాకుండా పెద్ద గొయ్యలుగా ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మట్టితవ్వకాల వల్ల భూములు సేద్యానికి, ఇతర అవసరాలకు పనికిరాకుండా అక్రమార్కులు మట్టి తవ్వకాలు సాగిస్తున్నారని ఉన్నతాధికారులు అక్రమ మట్టి తవ్వకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.




## విద్యార్థుల హక్కులకై ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటం



**ప్రజాపక్షం/చేర్యాలః** విద్యార్థుల హక్కులకై ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటం చేస్తుందని సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ అన్నారు.మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలో వివిధ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గౌతమి జూనియర్ కళాశాలలో సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థుల నుండి సభ్యత్వ నమోదును చేస్తుందని, ఈ సభ్యత్వ నమోదు ద్వారా విద్యార్థి ఉద్యమాలను విద్యార్థులకు చేరవేయడం, ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్య వ్యతిరేక విధానాలను విద్యార్థులకు తెలియజేసి ఆ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులను సంఘటితం చేయడమే ఏఐఎస్ఎఫ్ లక్ష్యమని తెలియజేశారు.విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తమకి తెలియజేయాలని, క్రమశిక్షణగా చదువుకొని మంచి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కార్యదర్శి ఎస్కే యాసిన్, మండల సహాయ కార్యదర్శి పోతుగంటి ప్రశాంత్, మండల ఉపాధ్యాక్షులు గిరిక అభినయ్ శ్రీరామ్, ప్రవీణ్, పాల్గొన్నారు.

## పప్పు ధాన్యాల సాగుపై దృష్టి సారించాలి

### ఎడిఎ అనిల్



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా పప్పు ధినుసుల సాగుపై రైతులు దృష్టిసారించాలని ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ పేర్కొన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్ రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత పోషణ్ మిషన్ ద్వారా రాయితీ శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, పత్తి పంటలకే పరిమితం కాకుండా పప్పుధాన్యాల సాగును విరివిగా చేపట్టాలని సూచించారు. యాసంగి సీజన్ ప్రారంభమైనందున ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని కోరారు. రైతులను పప్పు ధాన్యాల సాగు వైపు పోత్సహించేందుకు 50 శాతం రాయితీపై విత్తనాలు ప్రభుత్వం అందిజేస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఎన్‌బిఈజి 47 రకం శనగ విత్తనాలు 8 క్వింటాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ రకం ఏపుగా పెరగడం వలన మిషన్ హర్వెస్టింగ్‌కు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, ఎఒ వసంతరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఎఈఒలు భాను, కిరణ్, ఖలీల్, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్ డ్రెస్సులు పంపిణీ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల పరిధిలోని వెంకటాపూర్ (బిజి) ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాత్లావత్ బొద్దు నాయక్ ఆధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో ధాతలు గ్రామానికి చెందిన చెక్కల మహేష్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, చెక్కల గణేష్ పలకలు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు కనకయ్య, నరేందర్ ఉపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక కష్టాల నడుమ శ్రమించి పండించిన మొక్కజొన్న పంట కొనుగోలుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం సిగ్గుచేటని నిలదీశారు. దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే కొనుగోలుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కజొన్న పంట కోతకు వచ్చి రోడ్లపై మక్కలు ఆరబోసి మద్దతు ధర కోసం ఆశగా ఎదురు చూస్తున్న రైతులకు నిరాశనే ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో పంట సరైన దిగుబడి రాక బాధ పడుతున్న రైతులకు బహిరంగ మార్కెట్లో ధర లేకపోవడం, పంటను కోసి పదిహేను రోజులు దాటినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కేంద్రం మక్కజొన్న క్వింటాలుకు రూ 2400 ధర నిర్ణయించినప్పటికీ మార్క్ ఫడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు విక్రయించాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల, వ్యవసాయం పట్ల నిర్లక్ష్య ధోరణి నిరూపితం అయిందని, రైతులు ఒకవైపు యూరియా కోసం పడరాని పాట్లు పడిన రోజులు మరువక ముందే మరో వైపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక రైతుల ఉసురు పూసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి ఏ మాత్రం రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్నా వెంటనే మార్క్ ఫడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర అందించాలని, లేని పక్షంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని చేస్తామని వివరించారు.

# మహిళపై అత్యాచారం, హత్య

### పాత నేర చరిత్ర ఉన్న అరాచకం

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి

**ప్రజాపక్షం/మెదక్ :** పాత నేర చరిత్ర ఉన్న మృగానికి రెండు రోజుల్లో జీవిత ఖైదు పడుతుంది... అంతకు ముందే ఓ మహిళపై విచక్షణ రహితంగా అత్యాచారం చేసి దారుణంగా హత్య చేశాడు. గిరిజన మహిళను చెట్టుకు కట్టేసి వివస్త్రను చేసి అత్యాచారం చేసి హత్య చేసిన నింధితుడు చిక్కాడు. రెండు రోజుల్లో జీవిత ఖైదీ శిక్ష పడుతుందన్న ఉద్దేశ్యంతో వెళ్ళే ముందు అమాయక మహిళ ప్రాణాలు తీసిన మృగాన్ని పోలీసులు గుర్తించారు. ఇదే తరహాలో మహిళలను హత్య చేసిన కేసులో సోమవారం జడ్జి నిందితుడు ఫకీర నాయక్ కు జీవిత ఖైదు విధించింది. పాత నేరస్తుడిని గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకుని ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సేవాలాల్ తండాకు చెందిన ఫకీర నాయక్ ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం అంబోజి గూడలో నివాసం ఉంటున్నాడు. గతంలో జిల్లాలోనే ఫకీర నాయక్ పై ఏడు కేసుల వరకు ఉన్నాయి. మెదక్ పట్టణంలో ఇదే తరహాలో అత్యాచారం చేసి హత్య చేశాడు. అలాగే మరో మహిళను కల్లు దుకాణంలో అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. మహిళను దారుణంగా చంపిన వ్యవహారం పై సీరియస్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ ఇద్దరు డీఎస్పీ లతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ జరిపారు. ఇక వైన్స్ వద్ద మద్యం తీసుకుంటున్న సీసీ కెమెరాలో గుర్తించి విచారణ జరపగా మహిళలను దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసింది పాత నేరస్తుడు ఫకీర నాయక్ గా గుర్తించారు. అయితే మరో మహిళ హత్య కేసులో జిల్లా జడ్జి నిందితుడికి జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చారు. అక్కడికి వచ్చిన నిందితుడిని అదుపులోకి తీసుకుని హత్య స్థలంలో నుంచి తీసుకు వెళ్లిన ముక్కు పుడక, హత్యకు ఉపయోగించిన రాయి, కట్టే, చర్చి వద్ద పార వేసిన బట్టలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపాడు. ఎలాగు శిక్ష పడుతుందన్న ఉద్దేశ్యంతోనే నిందితుడు ఈ ఘాతుకానికి పాడినట్లు తెలుస్తుంది. కాబటి వెళ్ళే ముందు కోరిక తీర్చుకోవాలని అడ్డా కూలిని పొట్టన పెట్టుకున్నట్లు చెబుతున్నారు. ఎస్పీ మహేందర్, మెదక్, తూప్రాన్ డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్,సిఐజార్జ్,అహమ్మద్,ఎస్ఐఅమర్లుపాల్గొన్నారు.




### పోలీసులను అభినదించిన ఎస్పీ

మహిళా హత్య కేసు త్వరగా ఛేదించి నిందితుడిని పట్టుకున్న పోలీస్ లను జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు అభినందించారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన ఇద్దరు డీఎస్పీ లు, మెదక్ సీఐ తో ఎస్ఐ అమర్ ల, సిబ్బంది నర్సింలు, ప్రశాంత్, నాగరాజు, విజయ్ ప్రశంసా పత్రాలతో పాటు నగదు పుష్కరం అందజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

### బాలికల పట్ల ఎవ్వరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా శిక్షాఅర్హులవుతారు

### హేమ భార్గవి డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫర్ ఆఫీసర్ మెదక్ డిస్ట్రిక్ట్

### రంజిత్ రెడ్డి నర్సాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్




**ప్రజాపక్షం/నర్సాపూర్ :** జాతీయ, రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని నర్సాపూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది పి. సుధాకర్, నర్సాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంజిత్ రెడ్డి, డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫర్ ఆఫీసర్ హేమ భార్గవి, నర్సాపూర్ మండల ఎం.ఈ.ఓ. తారా సింగ్, లోక్ అదాలత్ లీగల్ సర్వీస్ న్యాయవాది మధు శ్రీ శర్మ, స్వరూపారాణి లు మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం వీరు అంతర్జాతీయ బాలికల దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, విద్యార్థులు భారత రా జ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను సంపూర్ణంగా అందుకోవాలన్నారు, దేశంలో బాలికల రక్షణ కోసం భారత రాజ్యాంగం ద్వారా పలు చట్టాలను రూపొందించినప్పటికీ అట్టి చట్టాలను బాలికలు తమ తమ ఆత్మ ధైర్యంతో తమ రక్షణకు చట్టాలను సద్వినియో గం చేసుకొని సమస్యల నుండి రక్షించుకొని, చట్టబద్ధంగా సమస్యలను అంతమొందించి సమాజంలో స్ఫూర్తిగా నిలవాలి అన్నారు, తలెత్తినప్పుడు రక్షణ పొందేందుకు 100 కాల్ ద్వారా కానీ, షీ టీం కు గాని ఫోను ద్వారా సమాచారం ఇచ్చిన వెంటనే తక్షణమే ప్రత్యక్ష సహాయం అందుకోవచ్చు అన్నారు, చదువుకొని విజ్ఞానవంతులుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకోనుటకు బాల్యవివాహాలను నిర్మలలించాలన్నారు. నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది పి.సుధాకర్, నర్సాపూర్ సబ్ ఇ న్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంజిత్ రెడ్డి, నర్సాపూర్ తాలూకా ఐసిడిఎస్ సిడిపిఓ హేమాభార్గవి, నర్సాపూర్ ఎం.ఈ.ఓ. తారా సింగ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదులు సి.హెచ్. స్వరూప రాణి, మధు శ్రీ శర్మ, రాజు నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, హబ్ కోఆర్డినేటర్ సంతోష, జెండర్ కోఆర్డినేటర్ కవిత, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కల్వకుంట గ్రామంలో వైద్య అధికారుల పర్యటించిన



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు కల్వకుంట గ్రామంలో ఇంటింటికి తిరిగి వైద్యాధికారులు పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటింటికి తిరిగి పరిశుభ్రతను పరిశీలించడం జరిగింది. గ్రామంలో పరిశుభ్రత మంచిగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కొండయ్య, హెచ్ఈఓ రామారావు, ఏఎన్ఎం అరుణ కుమారి, ఆశ వర్కర్లు పద్మ , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ




**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఎండగడుతూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎండగడుతూ ప్రతి ఇంటింటికి తిరుగుతూ బాకీ కార్డులను అందించామన్నారు. 22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రైతుబంధు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, రైతు రుణమాఫీ, వృద్ధులకు పెన్షన్, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థినిలకు స్కూటీ, దివ్యాంగులకు 6 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు సరైన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిజ్జ సంపత్, మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి, వెంకటస్వామి, మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి, గ్రామ అధ్యక్షుడు చల్మెటి నాగరాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులురంజిత్ గౌడ్, యూత్ అధ్యక్షులు మావురం రాజు, చంద్రం, లచ్చపేట రాములు గౌడ్, పంపరి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివను అభినందించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

**ప్రజాపక్షం/కొల్చారం :** మండలం లోని పోతం శేట్ పల్లి టి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన తాటి బెల్లం టి పాయింట్ ప్రోపరేటర్ శివకుమార్ మంగళవారం నాడు నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏడుపాయల దుర్గాభవాని మాత దర్శనానికి వెళ్లే భక్తులకు మరియు మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలు దారులకు సైతం అందుబాటులో ఉండే విధంగా జాతీయ రహదారి పక్కనే తాటి బెల్లం టి పాయింట్ ఏర్పాటు చేసి సేద తీర్చుతున్న ప్రొప్రైటర్ శివ, చందు లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో యువత మండల అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ సర్పంచులు ఎంపీటీసీ లు కొమ్ముల యాదగౌడ్, చిట్యాల యాదయ్య, సాయిని సిద్దిరాములు, నంగునూరీ గౌరీ శంకర్, సోమా నర్సిములు తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కుచట్టాన్ని పరిరక్షించుకుందాం

## డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్ పిలుపు




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం సమాచార హక్కు చట్టం, 2005 (ఆర్‌టిఐ) అనేది ప్రభుత్వ రంగ సంస్థల నుండి సమాచారం పొందడానికి పౌరులకు అధికారాన్నిచ్చే ఒక చట్టం ఈ చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తవుతున్న ఈ నెల 5 నుండి జరుగుతున్న వారోత్సవాలలో బాగంగా డిబిఎఫ్ ఆధ్వర్యంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్ మంగళవారం నాడు నిజాంపేట మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో మరియు రాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సమాచార హక్కు చట్టం 20సంవత్సరాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పారదర్శకత, జవాబుదారీ తనాన్ని ప్రోత్సహిస్తూ అవినీతిని అరికట్టడానికి సహాయపడుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం, భారతీయ పౌరులు ప్రభుత్వ సంస్థల వద్ద ఉన్న సమాచారాన్ని, రికార్డులను కోరవచ్చు. ఈ చట్టం వినియోగదారులకు సాధికారతను కల్పించి, ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ) ప్రకారం, ప్రతి భారత పౌరుడు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కును కలిగి ఉంటాడన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వాల పనితీరులో బహిరంగత, జవాబుదారీతనం పెరుగుతూ సమాచారం సులభంగా అందుబాటులో ఉండటం వల్ల అవినీతిని అరికట్టడానికి ఈ చట్టం ఒక ముఖ్య సాధనమన్నారు. పౌరులు లిఖితపూర్వకంగా సమాచారాన్ని కోరుతూ అభ్యర్థన చేయాలన్నారు. సాధారణంగా సమాచారాన్ని 30 రోజులలోపు అందించాలి, కొన్ని అత్యవసర సందర్భాలలో 48 గంటలలోపు అందించాలన్నారు. కేంద్రంలో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి), రాష్ట్రాలలో రాష్ట్ర సమాచార కమిషన్లు ఈ చట్టాన్ని అమలు చేస్తాయన్నారు. ప్రజల దగ్గర కు వ స్తున్న సమాచారా న్ని దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతుందన్నారు. ఎమ్మార్వో శ్రీనివాస్, డిప్యూటీ ఎ మ్మార్వో ర మ్యశ్రీ, ఆర్ ఐ ప్రీతి, ఇమాద్, సీనియర్ అసిస్టెంట్ ర మేష్ , రాజు, రమేష్ తోపాటు కార్యాల య సిబ్బంది, రాంపూర్ హెచ్ఎం పద్మా రెడ్డి, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్వర్యంలో జిల్లా ఎస్పీకి సన్మానం



**ప్రజాపక్షం/రామాయంపేట:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి అధ్వర్యంలో మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డివి శ్రీనివాస్‌రావు, అడిషనల్ ఎస్పీ మహేందర్‌లను సన్మానించారు. అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి యేటా రెడ్‌క్రాస్ అద్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు విషయమై ఎస్పీని కలిసి చర్చించారు. ఈసారి కూడా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని ఎస్పీ వారికి సూచించారు. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం అందుబాటులో ఉంటుందని అవసరమైన వారు రెడ్‌క్రాస్ సభ్యులను సంప్రదించాలన్నారు. రక్తదాతల సమూహంకు సంబందించిన వాట్సప్ గ్రూప్ ఉంటే బాగుంటందని ఎస్పీ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. అనంతరం మెదక్ డిఎస్‌పి ప్రసన్నకుమార్‌ను కలిసి సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా చైర్మెన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాదికారి డిజి శ్రీనివాసశర్మ, ఎంసీ మెంబర్లు దేమె యాదగిరి, ప్రసాద్‌లు ఉన్నారు.

# పాత బాకీలు తీర్చడంతోనే సమయం సరిపోతుంది

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





**ప్రజాపక్షం/నిజాంపేట్ :** గత ప్రభుత్వం చేసిన పాత బాకీలు తీర్చడంతోనే సమయం సరిపోతుందని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నిజాంపేట మండలం రాంపూర్ గ్రామంలో మంగళవారం లీల గ్రూప్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. గత ప్రభుత్వ హయాంలో మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టారని విమర్శించారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి మరెన్నో అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మోసపూరిత మాటలపై అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన పెంచాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ తోనే ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, నిజాంపేట మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్, నాయకులు కొమ్మాట బాబు, పంజా మహేందర్, నజీరుద్దీన్, మారుతి, నాతిలక్ష్మా గౌడ్, గరుగుల శ్రీనివాస్, కొమ్మాట సత్యనారాయణ, జెల్లాలక్ష్మణ్, రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

## ఆర్డీవో రమాదేవి



**ప్రజాపక్షం/రామాయంపేట:** మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులో వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని మెదక్ ఆర్డీవో రమాదేవి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రజనికుమారితో కలిసి సిబ్బందితో సమావేశంలో పాల్గొన్నారు. రికార్డులు తనిఖీ చేసి సిబ్బందికి విదుల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. విదుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసమావేశంలో ఆర్ఐ గౌస్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటిని అందించేందుకు తనవంతు కృషి చేస్తా



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఎంతటి నీటి సమస్య ఉన్నా తాను స్వంతంగా పరిష్కరించి రత్నాపూర్ గ్రామస్థులకు మంచినీటిని అందించేలా సాయశక్తుల కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు కండెగారి ఆంజనేయులు అన్నారు. రత్నాపూర్ గ్రామంలోని కొరివివాడలో తీవ్రంగా నీటి సమస్య ఉందని తెలుసుకున్న కండెగారి ఆంజనేయులు తన స్వంతంగా సింగిల్ ఫేజ్ మోటరు, స్టాటర్ డబ్బా కేబుల్ వైర్ తెప్పించి మంచినీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా కండెగారి ఆంజనేయులు మాట్లాడుతూ మంచినీటి కోసం గ్రామస్థులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతోనే తనవంతు సేవలను అందిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వం అద్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు, కొనుగోలు దారులకు పలు సూచనలు చేశారు. దాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. పనలను త్వరతగతిన పూర్తి చేయాలని లబ్దిదారులతో పాటు అధికారులకు సూచించారు. పెండింగ్ బిల్లులు ఉంటే వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఆయన వెంట ఎంపిడివో షాజిలొద్దిన్‌తో పాటు తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహకారం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని పలు గ్రామాలలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా ఆర్తికసాయం అందజేశారు. మండల పరిధిలోని బిక్యతండా గ్రామపంచాయతీ పరిధి సీత్యతండాకు చెందిన మునావత్ రాములునాయక్ అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి తనవంతు సహాయంగా రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. బిక్యతండాకు చెందిన ధన్‌సింగ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి రూ. 5వేలు, చిన్న గొట్టిముక్ల గ్రామంలో మృతిచెందిన మన్నె సత్తయ్య కుటుంబానికి రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు. వారాల గణేశ్, దేవనబోయిన కృష్ణ, కములయ్యగారి వెంకటేశ్, ఇసారపు రాజుగౌడ్, గిరిజన సంక్షేమ సంఘం తాలుకా అధ్యక్షులు సూర్యంచౌహాన్, బద్రునాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతిరాథోడ్ పాల్గొన్నారు.



# పత్తి రైతులకు విజ్ఞప్తి..




మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

వర్ధన్నపేట/ ప్రజా పక్షం: దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెకటయ్య అన్నారు. మంగళవారం వారు మట్లాడుతూ 202526 సంవత్సరమునకు గాను ప్రభుత్వ కనీస మద్దతు ధర రూ, 8110/లు నిర్ణయించడం జరిగింద న్నారు. తమ పత్తి (నరుకును) ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ వారికి అమ్ముటకు గాను జిన్నింగ్ మిల్లుకు తీసుకు వచ్చే ముందే వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పత్తి పంట వేసినట్లు నమోదు తప్పని సరిగా చేసుకోవలన్నారు. సీసీఐ వారి కిసాన్ యాఫ్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకొని వచ్చిన వారి కాటన్ మాత్రమే సీసీఐ వారు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పత్తిని బాగా ఆరబెట్టి తేమ శాతం 12 శాతం లోపు ఉండే విధంగా చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసుకుని తీసుకురావలని తెలిపారు. పత్తి తేమ శాతం 8 నుండి 12 శాతం లోపు ఉ ంటే ఒక్కో శాతం పెరిగే కొద్ది క్వింటాలుకు రూ, 81 రూపాయలు తగ్గుతా యన్నారు. జిన్ని ంగ్ మిల్లుకు వచ్చేటప్పుడు రైతులు ఆధార్ కార్డు జీరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్ , ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ నంబర్ వెంట తెచ్చుకోవలన్నారు. ఆధారుతో అనుసంధానం అయిన బ్యాంక్ లో మాత్రమే మీ యొక్క పత్తి అమ్మిన డబ్బులు జమచేయడం జరుగుతుందని వివరించారు. రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోళ్ల సంబంధిత సేవలకై ఫోన్ నెంబర్ 18005995779,వాట్సప్ చాట్ సేవలకు 8897281111 లను వినియోగించుకోవచ్చని రైతు లకు విజ్ఞప్తి చేశారు.

## గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేయించండి

ప్రజాపక్షం/రఘునాథపల్లి: జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆవులు, గేదెలకు పశు వైద్య సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న గాలికుంట వ్యాధి నివారణ టీకాలను ఈనెల 15 తేది నుండి నవంబర్ 14వరకు మండ లంలో నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధి కారి ఎస్.కె.ఆసీఫా తెలియజేశారు.అందులో భాగంగా ఈనెల 15తేదీ నుంచి 17వ తేదీ వరకు రఘునాథపల్లి, కోమల్ల, నిడిగొండ, 18 నుండి 20వ తేది వరకు గోవర్ధనగిరి, బానాజీ పేట, ఫతేషాపూర్, 21 తేది నుండి 23 వరకు కుర్చపల్లి, వెల్ది, ఇబ్రహీంపురం, 24 నుండి 27 వరకు అయ్యవారిగూడెం, ఎల్లారెడ్డి గూడెం, శ్రీమన్నారాయణపురం, 28 నుండి 30 వరకు అశ్వరావుపల్లి, కంచనపల్లి, లక్ష్మీ తండాలో, నవంబర్ 1 తేది నుండి 14వ తేది వరకు గబ్బెట గ్రామంతో పాటు మిగిలిన గ్రామాల్లో వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆవులు, గేదెలకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని తెలి పారు.

## దండుగుల మురళీకృష్ణ క్షమాపణ

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ఎస్ఎఫ్ఐ కార్య దర్శి దండుగుల మురళీకృష్ణ క్షమాపణలు చెప్పారని వాణి హైస్కూల్ కు చెందిన విద్యా ర్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మురళీకృష్ణ మ ద్యం సేవించి నలుగురు యువకులతో కలిసి వాణి స్కూల్లో అనుమతి లేకుండా ప్రవేశించి ఉపాధ్యాయురాలిని బెదిరిస్తూ ఫోటోలు, వీడియో తీయడం సరైంది కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంక టేష్, ప్రిన్సిపల్ సుమలత, తల్లిదండ్రులు ఖలీల్, రమేష్, పరమేశ్వర్, శ్రీరామ్, మమత, నర్సింహచారి, శ్రీనివాస్, సమ్మయ్య, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పౌర సేవాకేంద్రం భవనం ప్రారంభం

ప్రజాపక్షం /పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌర సేవ కేంద్రం భవనాన్ని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవితో పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

డిఎస్పి సూర్యనారాయణ



ప్రజాపక్షం/మహాదేవపూర్;చట్ట వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ హెచ్చరించారు.మంగళవారం సిఐ వెంక టేశ్వర్లు,ఎస్సై పవన్ కమార్ తో కలిసి మండలంలోని ఎడ పల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా గ్రామంలో గ్రామస్తుల వివవ రాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం నంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి జరిమానా విధించారు.ఈ సంద ర్భంగా గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లా డుతూ గుడుంబా,గుట్కా,గంజాయి లాంటి నిషేధిత పదా ర్థాలను విక్రయించినా,ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.యువత బాగా చదువు కుని ఉన్నతంగా ఎదగాలని అన్నారు.అలాగే గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీ సుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ రెండవ ఎస్సై శశాంక్,కాళేశ్వరం,పలిమెల ఎస్సైలు తమాషా రెడ్డి,రమేష్,పోలీసు సిబ్బంది పాల్గొ న్నారు.

## బీసీ రిజర్వేషన్‌లపై బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు

-జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్



ప్రజాపక్షం /సంగారెడ్డి : బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రజలంతా కోరుతున్న సందర్భంలో బీసీ రిజర్వే షన్ లపై హైకోర్టు స్టే ఇవ్వడం తగదని వెంటనే రిజర్వేషన్ లను కల్పించాలని కోరుతూ ఈ నెల 18 నాడు బీసీ సంఘాల జేఏసి ఇచ్చిన బంద్ లో సిపిఐ జిల్లా శ్రేణులన్నీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లని సిపిఐ పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలా లుద్దీన్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బీసీ రిజర్వేషన్ లు అమలు చేయాలని ప్రజలు రాష్ట్రాలు కోరుతుంటే బిజెపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పుడు బిజెపి అసలే స్వరూపం బయటపడుతుందని అన్నారు. అగ్రవర్ణ కులాల వెనుకబడిన వారికి ఏ రాష్ట్రం, ప్రజలు , అడగలేదన్నారు. , ఎక్కాడా దర్నాలు ,నిరసనలు జరగలేదని , బిజెపి ప్రభుత్వం 10 శాతం కూడా లేని వారికి 10 శాతం రిజర్వే షన్‌లు ఇచ్చి పార్లమెంట్‌లో ఆమోదింప చేసుకొని సుప్రీం కోర్టు విధించిన 50 శాతం పరిమితి కూడా మించిపోయిం దని ఇది బిజెపి కి అగ్రవర్ణాలకు ఇచ్చే సహకారమని అగ్రవ ర్ణాల పై చూపుతున్న ప్రేమ ,బీసీలపై చూపుతున్న వివక్షత కనబడుతుందన్నారు. కానీ బీసీలు అడిగితే మాత్రం చేయ ట్లేదని ఇప్పటికైనా బిజెపి నాటకాలు మానేసి బిసి బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని లేకపోతే ఒక విషయం మాత్రం బిజెపి గుర్తుపెట్టుకోవాలని, తెలంగాణ ఉద్యమా నికి పురిటి గడ్డ దేశంలోనే తెలంగాణ ఉద్యమాలు నిర్మిం చిన చరిత్ర కలదు అన్నారు. నిజాం నుంచి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నుంచి ప్రత్యేక తెలంగాణ ఇలాంటి పోరాటాలు నిర్వహించిన చరిత్ర తెలంగాణకు కలదు. ఇలాంటి పోరాటాలు బీసీ ఇల్లు కోసం ఉధృతం కాకుముందే కేంద్ర ప్రభుత్వం బిసి బిల్లు ఆమోదించాలని లేని పక్షంలో బిజెపిని రానున్న ఎన్నికల్లో తిరస్కరిస్తారని అన్నారు. బీసీ రిజర్వేషన్ లు అమలు అయ్యేంత వరకు సిపిఐ పార్టీ కార్యకర్తలు పోరాటాలకు నాయకత్వం వహిం చాలని కోరారు.

## రైతులకు ప్లాట్ల పట్టాలు మంజూరు చేయాలి

- టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

ప్రజాపక్షం /కొండాపూర్ : మండల పరిధిలోన అలియాబాద్ ,తొగర్‌పల్లి, గ్రామాల్లో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అలియాబాద్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్లాట్ల సర్టిఫికేట్లు వెంటనే మంజూరు చేయాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కోల్పోయిన రైతులు గత కొన్ని సంవత్సరాలు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారని వారికి తక్షణమే ఇండ్లు ప్లాట్ల మంజూరు చేసి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

అదే విదంగా తొగర్‌పల్లి, గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పాఠశాల భవనం పాడు పడిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్‌కు తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, తో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపిటీసీ నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం, కమలాపూర్: మండలంలోని దేశరాజుపల్లి ప్రభుత్వ యుపిఎస్ పాఠశాలలో 20002001వ సంవత్సరంలో 7వ తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులతో విద్యార్థులు మేధి లినటువంటి పద్ధతులు, చేసినటువంటి అల్లరి చేష్టలను గుర్తు చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు హసన్ అలీ మాట్లా డుతూ... మనం భవిష్యత్తులో ఎంత ఎత్తు ఎదిగినప్పటికి ఒర్పుతో మెలగాలని, విద్యార్థుల మధ్య సమైక్య భావం ఎల్లప్పుడు ఇలానే కొన సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగూర్ల మహేందర్, కోలే కృష్ణ, ఇనుపల్లి మహేందర్, మర్రిపల్లి రాజు, తిరుపతి, రాజు, కుమార్ లతో పాటు విద్యార్థి బృందం పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయానికి రూ. 10వేల ఆర్థిక సహాయం

ప్రజాపక్షం, కమలాపూర్: కమలాపూర్ మండలంలోని జుజునురు పల్లె పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణాని కై బిఆర్ఎస్ పార్టీ హుజురా బాద్ నియోజకవర్గం సీనియర్ నాయకులు పింగిలి ప్రదీప్ రెడ్డి రూ. 10వేల ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్నారు. ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ఆయన సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందించిన ప్రదీప్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అఖిల భారతీయ పద్మశాలి సంఘం కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో అఖిల భారతీయ పద్మశాలి సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. మంగళవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బాచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వద్నాల నరేందర్ హజరయ్యారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండల కమిటీ ఎన్నిక చేపట్టారు. మండల అధ్యక్షులుగా ఊసకోయిల ప్రకాష్ ఎన్నికైయ్యారు. ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి హరీష్, ఉపాధ్యక్షులు చిదురాల కిరణ్ కుమార్, గాజుల చక్రపాణి, సహాయ కార్యదర్శి కొండబత్తిని ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షులు ఉడుత శ్రీనాథ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షులు ప్రకాష్ మాట్లాడుతూ పద్మశాలిల సమస్యలపై తనవంతు పోరాటం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు యూడీఐడీ సదరం క్యాంపుకుహాజరుకావాలి

ప్రజాపక్షం/జనగామ : జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు, రెన్యువల్ వారు, మీ సేవలో యూడీఐడీ వెబ్‌సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రశీదుకు వచ్చిన మేసేజ్ తేదీలలో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని డీఆర్ డీవో వసంత కోరారు. ఈ నెల 15 నుంచి 31వ తేది వరకు వికలాం గులకు డాక్టర్లచే క్యాంపులు నిర్వహించబడునన్నారు.కావున విక లాంగులు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన శిభిరా నికి హాజరుకావాలని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్‌నెం. 8008202287ను సంప్రదించాలన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/జనగామ: జిల్లా కేంద్రంలోని సమాచార, పౌరసంబం దాల శాఖ కార్యాలయంలో ఔట్‌సోర్స్ పద్ధతిలో అసిస్టెంట్ పబ్లిక్ రిలే షన్ ఆఫీసర్, ఫోటోగ్రాఫర్‌గా 6నెలల పాటు పనిచేసేందుకు అర్హత గల వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 15 నుండి 17 వరకు జిల్లా సమాచార పౌరసంబం దాల శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## కిషోర బాలికలు, తల్లులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాపక్షం/దేవరుప్పుల: పోషకమాసం పురస్కరించుకుని మండ లంలోని ధరావత్ తండాలో సెక్టార్ ప్రోగ్రాం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్స్ ర్యాలీ నిర్వ హించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లా డుతూ కిశోర బాలికలకు, తల్లులకు, గర్భిణీ స్త్రీలకు బలమైన పోషక ఆహార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి టీచర్స్, తల్లులు, కిషోర బాలికలు, గ్రామస్థులు పాల్గొన్నారు.